రాజన్న ఆలయంలో డిజిటల్ నగదు సేవలు

ఇప్పటికే హుండీ, లడ్డూ ప్రసాదాలు, అన్నదాన విరాళాల్లో అమలు

వేములవాడ, అక్టోబర్ 23: వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయం సాలిన ₹100కోట్ల వరకు ఆదాయం కలిగి ఉండగా, కోటిన్నర మందికి పైగా భక్తులు స్వామివారిని దర్శించుకుంటారు. అయితే ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకొని భక్తులకు నగదు రహిత సేవలను మరింత అందించేందుకు ఆలయ అధికారులు కసరత్తు చేస్తున్నారు. విరాళాలను సేకరిస్తున్నట్టుగానే పలు విభాగాలలో కూడా నగదు రహిత సేవలను తీసుకువస్తున్నారు. ప్రతి విభాగానికి ప్రత్యేక యూజర్ ఐడీని ఇచ్చి డిజిటల్ నగదు లావాదేవీలను కొనసాగిస్తున్నారు. ఇప్పటికే హుండీ, అన్నదానం విరాళాలు, భీమేశ్వర సదన్, కోడెల బుకింగ్ కౌంటర్ విభాగాల్లోనూ డిజిటల్ నగదు లావాదేవీలను అమలు చేసేందుకు సిద్ధమయ్యారు. పూర్తి స్థాయిలో డిజిటల్ లావాదేవీలు అందుబాటులోకి వస్తే చేతివాటాలు, అక్రమ పద్ధతుల్లో నగదు కాజేసే వ్యవహారాలకు చెక్ పడుతుందని భావిస్తున్నారు. ఈ విషయమై ఆలయ ఈవో వినోద్‌రెడ్డి మాట్లాడుతూ, డిజిటల్ నగదు లావాదేవీలను ఆలయంలోని అన్ని విభాగాలకు విడుతల వారీగా విస్తరిస్తామని చెప్పారు. ప్రధానంగా డిజిటల్ చెల్లింపులలో భక్తుల నుంచి డిమాండ్ వస్తున్నదని, అందుకు అనుగుణంగా ప్రసాదాల విక్రయం, పీఆర్‌వో కార్యాలయంలో ప్రస్తుతానికి అమలు చేస్తున్నామన్నారు. మిగతా ముఖ్య సేవలు, వసతి గదుల కేటాయింపులోనూ అమలు చేస్తామన్నారు.

రాజన్న ఆలయం

డిజిటల్ లావాదేవీలు

రుణాల మంజూరు త్వరగా పూర్తి చేయాలి

- కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా
- పీఎంఎఫ్ఎంఈపై సంబంధిత అధికారులతో సమీక్ష

కలెక్టరేట్ : మాట్లాడుతున్న కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

కలెక్టరేట్, అక్టోబర్ 23 : జిల్లాలో ఆహార భద్రత యూనిట్ల ఏర్పాటుకు ప్రధాన మంత్రి ఫార్మాలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ (పీఎంఎఫ్ఎంఈ) కింద మంజూరైన యూనిట్ల గ్రౌండింగ్‌కు బ్యాంకర్లు పెండింగ్ రుణాలు మంజూరు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా సూచించారు. ఈ మేరకు బుధవారం కలెక్టర్ కలెక్టరేట్ మినీ సమావేశహాల్‌లో పీఎంఎఫ్ఎంఈ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. పీఎంఎఫ్ఎంఈ దరఖాస్తుల స్థితిగతులకు సంబంధించిన నివేదికను, పీఎంఎఫ్ఎంఈ దరఖాస్తుల స్క్రూటినీ, రుణాల మంజూరు, యూనిట్ ఏర్పాటు ప్రక్రియను అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఝా మాట్లాడుతూ ఇప్పటివరకు మన జిల్లాలో పీఎంఎఫ్ఎంఈ సంబంధించి 272 యూనిట్ల ఏర్పాటుకు రుణాలు మంజూరు చేయగా, 214 యూనిట్లు రుణాల పంపిణీ పూర్తి చేశామని, 170 యూనిట్లు గ్రౌండ్ చేశామని, 119 యూనిట్లకు సబ్సిడీ వచ్చిందని తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో బ్యాంకుల దగ్గర పెండింగ్ ఉన్న 73 పీఎంఎఫ్ఎంఈ దరఖాస్తులను పరిశీలించి, త్వరగా అర్హత ప్రకారం రుణాల మంజూరు ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ బ్యాంకర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో పీడీ శేషాద్రి, ఎల్డీఎం మల్లికార్జున్, ఇన్‌చార్జి జీఎం డీఐసీ భారతి, స్టేట్ ప్రాజెక్ట్ మేనేజర్ దివ్యశ్రీ, డీఆర్పీ వెంకటేశ్ పాల్గొన్నారు.

నిత్యం పాఠ్యాంశాలను చదువాలి

తెలంగాణ చౌక్, అక్టోబర్ 23: విద్యార్థులు నిత్యం తమ పాఠ్యాంశాలను చదువతూ, రాస్తూ సాధన చేయాలని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా సూచించారు. ఈ మేరకు బుధవారం జిల్లా కేంద్రంలోని గీతానగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనఖీ చేశారు. మెనూ ప్రకారం ఏఏ వంటకాలు తయారు చేస్తున్నారో ఆరా తీశారు. అనంతరం తరగతి గదుల్లోని విద్యార్థులకు ప్రతి రోజూ నిర్వహించే పాఠాలకు సంబంధించి నోట్స్ తయారు చేసుకొని వాటిపై పట్టు సాధించాలని సూచించారు.

సింగిల్ విండోను సందర్శించిన ఏజీఎం

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 23 : మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయాన్ని నాబార్డ్ ఏజీఎం అభిషేక్ బుధవారం సందర్శించారు. సహకార బ్యాంకు అందిస్తున్న సేవల, వ్యాపార వ్యవహారాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, బోస్టన్ గ్రూప్ ఇండియా ప్రతినిధి ఆర్యన్, పీఏసీఎస్ డెవలప్ మేనేజర్ సత్యనారాయణ, కేడీసీసీ జనరల్ మేనేజర్ శ్రీధర్, రియాజ్, డీడీఎం జయప్రకాశ్ ఉన్నారు.

పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

తెలంగాణ చౌక్, అక్టోబర్ 23 : జిల్లాలోని కొన్ని ప్రైవేట్ యాజమన్యాలు సెలవు రోజుల్లో కూడా తరగతులు నిర్వహిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్ అన్నారు. ఈ మేరకు జిల్లా విద్యాధికారి రమేశ్‌కుమార్‌కు బుధవారం వినతిపత్రాన్ని అందజేశారు. నాయకులు వెంకటేశ్, అనిల్ గౌడ్, నవీన్ తదితరులు ఉన్నారు.

ముదిరాజ్‌లు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

ఫంక్షన్ హాల్‌ను ప్రారంభిస్తున్న రవీందర్‌రావు

గంభీరావుపేట, అక్టోబర్ 23 : ముదిరాజ్ కులస్తులు ఐక్యతతో ఉంటూ అన్ని రంగాల్లో రాణించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని నాఫ్స్ కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు అన్నారు. మండలంలోని గజసింగవరంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్మాణం చేసుకున్న ఫంక్షన్ హాల్‌ను బుధవారం కొండూరి రవీందర్‌రావు ప్రారంభించారు. ఒక విశాలమైన వేదికగా ఫంక్షన్ హాల్‌ను సంఘ సభ్యులు నిర్మాణం చేసుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పర్ష హన్మాండ్లు, ఏఎంసీ మాజీ చైర్‌పర్సన్ సుతారి సంపూర్ణ, సంఘ అధ్యక్షుడు వెంకటి, జజ్జరి శంకరయ్య, నర్సయ్య, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీ డబ్బులు రికవరీ

నమస్తే ఎఫెక్ట్

చందుర్తి,అక్టోబర్ 23 : మండలంలోని లింగంపేటకు చెందిన కర్ల నర్సయ్య ఉపాధిహామీ పనుల్లో భాగంగా రూ.10944 రావాల్సి ఉంది. కాగా, ఒకరి కూలీ మరొకరి ఖాతాలోకి అనే శీర్షికతో మంగళవారం 'నమస్తే తెలంగాణ'లో ప్రచురితమైంది. కాగా, అధికారులు స్పందించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు.. ఏపీడీ నర్సింహులు విచారణ చేసి, డబ్బులను రికవరీ చేసినట్లు ఇన్‌చార్జి ఎంపీడీవో నటరాజ్ తెలిపారు. కాగా, కూలీ ఆధార్ కార్డు కాకుండా మరొక్క వ్యక్తి ఆధార్ అనుసంధానం చేసిన వ్యక్తిపై చర్యలు లేకపోవడం విడ్డూరం.

విచారణ చేస్తున్న అధికారులు

జెండా మెసిన కాంగ్రెస్ కార్యకర్త ఆవేదన

- రేషన్ కార్డులు ఇవ్వాలంటూ సీఎంను కోరుతూ సిరిసిల్ల గాంధీ చౌరస్తాలో ప్లకార్డు
- పేదల సమస్యలు తీర్చాలని అభ్యర్థన


గాంధీ చౌరస్తాలో ఏర్పాటు చేసిన ప్లకార్డు

సిరిసిల్ల టౌన్, అక్టోబర్ 23: మన ప్రభుత్వంలో అందరికీ రేషన్‌కార్డులు ఇవ్వండి.. అంటూ జెండా మెసిన కాంగ్రెస్ కార్యకర్త పేరిట జిల్లా కేంద్రంలోని గాంధీ చౌరస్తాలో ఓ ప్లకార్డు ఏర్పాటు చేశారు. అగౌరవనీయులైన సీఎం రేవంత్‌రెడ్డికి మా సమస్య తెలియజేస్తున్నది ఏమనగా.. మాజీ సీఎం కేసీఆర్ ప్రభుత్వంలో మాకు రేషన్‌కార్డులు రాలేదు. మన కాంగ్రెస్ ప్రభుత్వంలో అయినా వస్తాయని సంతోషించాం. నేను ఒక కూలీ. నాకు లేబర్‌కార్డు కావాలని ఆఫీస్‌కు వెళ్తే రేషన్ కార్డు ఉంటేనే లేబర్‌కార్డు వస్తదన్నరు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే పథకాలకు మేము అనర్హులుగా ఉన్నాము. నా లాంటి పేద ప్రజలు రేషన్‌కార్డుల కోసం ఎదురుచూస్తున్నారు. మా పేద ప్రజల సమస్యలు గుర్తించి రేషన్ కార్డులు జారీ చేయగలరు. నువ్వు తెలివి ఉన్న సీఎం అయితే.. రేషన్ కార్డుల సమస్యలు తీర్చు.. మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేయకండి.. ఖబడ్దార్ కాంగ్రెస్ ప్రభుత్వం.. సీఎం రేవంత్‌రెడ్డి.. అంటూ ప్లకార్డులో రాసి ఉండగా, ఇదీకాస్త సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది.

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

- మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ
- ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

సిరిసిల్ల రూరల్ : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ కళ

సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 23 : రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళాచక్రపాణి సూచించారు. ఈ మేరకు బుధవారం సిరిసిల్ల 10వ, 22వ వార్డుల్లో మున్సిపల్ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలన్నారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా మున్సిపల్ వైస్ చైర్మన్ మంచి శ్రీనివాస్ గారు, కౌన్సిలర్ కల్లూరి లత మధు, బొలగం నాగరాజ్ గౌడ్, బుర్ర లక్ష్మీ శంకరయ్య, బుర్ర మల్లికార్జున్, ఏఎంసీ చైర్మన్ వేల్ముల స్వరూప తిరుపతి రెడ్డి పాల్గొనగా, ఏఎంసీ వైస్ చైర్మన్ ఎర్రవెల్లి ఏఎంసీ డైరెక్టర్లు, మెప్మా టీఎంసీ రాజేశం, మెప్మా సిబ్బంది, పుర ప్రముఖులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, రైతులు, హమాలీ సంఘం మహిళా సమైక్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

వీర్నపల్లి, అక్టోబర్ 23 : మండలకేంద్రంతో పాటు ఎర్రగడ్డతండా, గర్జనపల్లి, శాంతినగర్, భూక్యాతండా పరిధి రాశిగుట్టతండాలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏఎంసీ చైర్మన్ లాకవత్ రాములునాయక్, ఇన్‌చార్జి తహసీల్దార్ మారుతిరెడ్డి బుధవారం ప్రారంభించారు. ఏఎంసీ వైస్ చైర్మన్ లెంకల లక్ష్మణ్, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు తిరుపతి యాదవ్ ఉన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ఇల్లంతకుంట, అక్టోబర్ 18 : ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపెల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం మండలంలోని అనంతారం, పెద్దలింగాపూర్, చిక్కుడువాని పల్లి, వల్లంపట్ల, కందికట్కూర్ గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ముస్తాబాద్ మండల కేంద్రంలో ఫుట్‌బోర్డు వేలాడుతూ ప్రయాణం చేస్తున్న విద్యార్థులు

విద్యార్థులకు ఫుట్‌బోర్డే దిక్కు

- ఆర్టీసీ బస్సుల్లో విపరీతమైన రద్దీ
- పాఠశాలలకు వెళ్లేందుకు పాట్లు

ముస్తాబాద్, అక్టోబర్ 23: రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో ఆర్టీసీ బస్సుల్లో రద్దీ విపరీతంగా పెరిగింది. దీంతో విద్యార్థులకు ఫుట్‌బోర్డు ప్రయాణమే దిక్కువుతున్నది. నిత్యం పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే సమయంలో వచ్చే బస్సుల్లో ప్రయాణికులు పెద్ద సంఖ్యలో ఉండడంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. బుధవారం ఉదయం ముస్తాబాద్ నుంచి నామాపూర్ వెళ్లే బస్సులో ఇలా ఫుట్‌బోర్డుపై వేలాడుతూ గమ్యస్థానాలకు చేరుకున్నారు. ప్రతిరోజూ పాఠశాలకు వెళ్లే వచ్చే సమయంలో బస్సులు ఉండడం లేదని విద్యార్థులు వాపోతున్నారు. ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరిని ప్రశ్నిస్తున్నారు. ప్రయాణికుల రద్దీ, విద్యాసంస్థల సమయానికి అనుగుణంగా అదనపు బస్సులు నడపాలని కోరుతున్నారు.

రాజన్న నిత్యాన్నదాన ట్రస్టుకు రూ. లక్ష విరాళం

వేములవాడ టౌన్, అక్టోబర్ 23 : రాజన్న ఆలయ నిత్యాన్నదాన ట్రస్టుకు బుధవారం బొంబాయికి చెందిన డాక్టర్ రామ్ చంద్ర- పద్మావర్ దంపతులు రూ. లక్ష విరాళాన్ని ఆలయ అధికారులకు అందజేశారు. రాజన్నను దర్శించుకున్న అనంతరం వారికి ఆలయ అర్చకులు నాగారెడ్డిమండపంలో ఆశీర్వచనం చేసి, స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. వారి వెంట ఆలయ విశ్రాంత ఏఈవో ఆగమరావు, ఆలయ క్యాషియర్ గట్టు గౌతమ్ ఉన్నారు.

చెక్కును అందజేస్తున్న భక్తులు

ఆత్మగౌరవ సభ

సిరిసిల్ల టౌన్, అక్టోబర్ : మాదిగ ఉపకులాల ఐఖ్య వేదిక కన్వీనర్ కత్తెర దేవదాస్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలో మాదిగ, మాదిగ ఉపకులాల ఆత్మ గౌరవ సభ నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ చౌరస్థాలో నిర్వహించిన కార్యక్రమంలో కళాకారుల ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ సందర్భంగా కత్తెర దేవదాస్ మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ సాధించుకున్నామన్నారు. వర్గీకరణ సాధనకు అహర్నిశలు పోరాటం చేసిన మంద కృష్ణ మాదిగకు కృతజ్ఞతగా ఆత్మగౌరవ నిర్వహించినట్లు పేర్కొన్నారు. మున్సిపల్ కౌన్సిలర్ లింగంపల్లి సత్యనారాయణ, అంకని భాను, తదితరులు పాల్గొన్నారు.

వైద్యుల పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు

కలెక్టర్ సమక్షంలో నిర్వహణ

కలెక్టరేట్, అక్టోబర్ 23 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ దవాఖాన (జీజీహెచ్)లో ఖాళీగా ఉన్న పలు వైద్య పోస్టులు కాంట్రాక్టు పద్ధతిలో భర్తీ చేసేందుకు కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. కాగా, ఈ ఇంటర్వ్యూలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమక్షంలో నిర్వహించారు. జీజీహెచ్‌లోని బ్లడ్ బ్యాంక్, ఎమర్జెన్సీ వార్డ్‌ల్లో నాలుగు పోస్టులు ఖాళీ ఏర్పడగా, ఆయా పోస్టులకు సివిల్ అసిస్టెంట్ (ఎంబీబీఎస్) అర్హతగా నిర్ణయించి, దరఖాస్తులు ఆహ్వానించారు. ఇంటర్వ్యూలకు మొత్తం తొమ్మిది మంది హాజరుకాగా, అందులో ముగ్గురిని ఎంపిక చేసినట్లు ప్రభుత్వ జనరల్ దవాఖాన మెడికల్ సూపరింటెండెంట్ లక్ష్మీనారాయణ వివరించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో వసంతరావు, జీజీహెచ్ సూపరింటెండెంట్ లక్ష్మీనారాయణ, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

సంఘ ఉత్తమ సేవలపై నాబార్డు బృందం సందర్శన

కొండూరితో కలిసి సందర్శిస్తున్న నాబార్డు బృందం

గంభీరావుపేట, అక్టోబర్ 23 : గంభీరావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని బుధవారం నాబార్డు బృందం సందర్శించారు. సంఘం ద్వారా అందిస్తున్న ఉత్తమ సేవలపై పరిశీలించారు. ఈ సందర్భంగా నాఫ్స్ కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు వారికి అవగాహన కల్పించారు. సభ్యులకు రుణాలు అందిస్తూ ఎరువులు, విత్తనాలు విక్రయించడమే కాకుండా సంఘ పరిధి గ్రామాల్లో రైస్ మిల్, పెట్రోల్ బంక్, వైద్య సేవలు, గోదాములు, కూరగాయల మార్కెట్ నిర్మాణం తదితర అంశాలపై కొండూరి సూచించారు. సంఘ ధీర్ఘ కాళిక ప్రణాళికలు, లావాదేవీలు, సభ్యుల వాటాలపై తెలిపారు. ఈ కార్యక్రమంలో నాబార్డు ఏజీఎం అభిషేక్, (ముంబాయి). ఏజీఎం అఫ్‌సాద్(హైదరాబాద్), బోస్టన్ గ్రూపు ఇండియా ప్రతినిధి ఆర్యన్, కేడీసీసీ బ్యాంకు సీఈవో సత్యనారాయణరావు, ఫాక్స్ డెవలప్‌మెంట్ మేనేజర్ సత్యనారాయణ, డీడీఎం జయప్రకాశ్, కేడీసీసీ జీఎం శ్రీధర్, ఎల్లారెడ్డిపేట చైర్మన్ కృష్ణారెడ్డి, సంఘ డైరెక్టర్లు, సభ్యులు ఉన్నారు.

చందుర్తి ప్యాక్స్ ప్రత్యేక సమావేశం రసాభాస

చందుర్తి,అక్టోబర్ 23: చందుర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ప్రత్యేక సమావేశం రసాభాసగా సాగింది. బుధవారం చైర్మన్ తిప్పని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోళ్లపై నిర్వహించిన సమావేశంలో గత యాసంగి కొనుగోళ్ల సమస్యలపై అక్రమాలను నిలదీస్తూ డైరెక్టర్లు కన్నెర చేశారు. గత యాసంగి కొనుగోళ్ల వివరాలపై వాడీ వేడిగా చర్చించారు. గత యాసంగి ధాన్యం కొనుగోళ్ల అవకతవకలపై వివరాలు వెల్లడించిన తర్వాతే కొనుగోలు ప్రారంభించాలని డైరెక్టర్లు డిమాండ్ చేశారు. మిల్లర్ల నుంచి అలాట్మెంట్ రాకముందే కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తే ఎదురయ్యే ఇబ్బందులపై డైరెక్టర్లు సీఈవోకు వివరించారు. చైర్మన్ తిప్పని శ్రీనివాస్, వైస్ చైర్మన్ మోహన్, సీఈవో శ్రీవర్ధన్, డైరెక్టర్లు ఉన్నారు.

జోగాపూర్‌లో పాఠశాల రోడ్డుకు వివాదం

నిరసన తెలుపుతున్న మహిళా రైతు

చందుర్తి, అక్టోబర్ 23: మండలంలోని జోగాపూర్‌లో జిల్లా పరిషత్ పాఠశాలకు వెళ్లే రహదారి వివాదానికి దారి తీసింది, పాఠశాలకు సీసీ రోడ్డు లోకపోవడంతో ప్రతి వర్షాకాలం విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారి నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయగా, రోడ్డు మార్గంలో తమ వ్యవసాయ భూమి పోతుందని ఇదే గ్రామానికి చెందిన ఇద్దరు రైతులు రహదారి నిర్మాణాన్ని బుధవారం అడ్డుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న సీఐ వెంకటేశ్వర్లు సంఘటన స్థలానికి చేరుకొని రహదారి వివాదాన్ని పరిష్కరించారు. రోడ్డు నిర్మాణం చేపట్టాలని విద్యార్థులు, గ్రామస్తులు కూడా ఆందోళనకు దిగారు.

టీబీ రహిత సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం

ఇల్లంతకుంట, అక్టోబర్ 23 : టీబీ రహిత సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని టీబీ అలర్ట్ ఇండియా ఆర్గనైజేషన్ ప్రోగ్రాం జిల్లా అధికారి దండబోయిన శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని కందికట్కూర్, వల్లంపట్ల, రహీంఖాన్‌పేట గ్రామాల్లోని ఆరోగ్య కేంద్రాలను పరిశీలించి, ఏఎన్ఎంలకు, ఆశ కార్యకర్తలకు టీబీపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి శరణ్య, సీహెచ్‌వో శాంత, హెచ్ఈవో వెంకటరమణ ప్రసాద్, పీహెచ్ఎన్ తారాబాయి, సూపర్‌వైజర్ జవహర్, నవనీత, రాజవ్వ పాల్గొన్నారు.

బోయినపల్లి తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరణ

బోయినపల్లి, అక్టోబర్ 23 : బోయినపల్లి తహసీల్దార్‌గా నారాయణరెడ్డి బుధవారం బాధ్యతలు తీసుకున్నారు. ప్రస్తుత తహసీల్దార్ పుష్పలతను కలెక్టరేట్‌లో రిపోర్ట్ చేయాలని కలెక్టర్ ఆదేశించి నట్లు తెలిసింది. మహబూబాద్ నుంచి వచ్చిన తహసీల్దార్ నారాయణరెడ్డికి బోయినపల్లి తహసీల్దార్‌గా పోస్టింగ్ ఇవ్వగా ఆయన విధుల్లో చేరారు.

రైతులకు సహకార సంఘాలు అండగా ఉంటాయి

వేములవాడ రూరల్, అక్టోబర్ 23: రైతులకు సహకార సంఘాలు అండగా ఉంటాయని ఫ్యాక్స్ చైర్మన్, కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ ఏనుగు తిరుపతిరెడ్డి అన్నారు. వేములవాడ రూరల్ మండలం ఫాజుల్‌నగర్, వట్టెంల గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ ఆకుల దేవరాజం, వైస్ చైర్మన్ తూం లక్ష్మీకాంతరావు, డైరెక్టర్‌లు దొంతరవేణి రాజయ్య, సంజీవరెడ్డి, దొబ్బల మల్లేశం, కాంగ్రెస్ మండలాధ్యాక్షుడు వకుళభరణం శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డం హన్మాండ్లు, కొండ శేఖర్, చిందం తిరుపతి, బొడ్డు దేవయ్య, పెండ్యాల తిరుపతి, పర్శరాములు, ఆంజన్ కుమార్, బాలు, వెంకటేశం, ఈర్యనాయక్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

వేములవాడ రూరల్, అక్టోబర్ 23: అనుపురం గ్రామ శివారులోని కరీంనగర్-వేములవాడ రహదరిపై గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన్నట్లు వేములవాడ పట్టణ సీఐ వీరప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ దాదాపు 50 ఏండ్ల వ్యక్తి నల్ల పాయింట్, చొక్క లేకుండా ఉన్న వ్యక్తి రహదారి పక్కనే లభ్యమైయిందన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఎవరికైనా సమాచారం తెలిస్తే వేములవాడ పట్టణ పోలీస్‌స్టేషన్‌ను సంప్రదించాలన్నారు.

కార్మికులకు కనీస వేతనం అందించాలి

కలెక్టరేట్, అక్టోబర్ 23 : మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేసి, కనీస వేతనం రూ. 26 వేలు అందించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోడం రమణ అన్నారు. తెలంగాణ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 25న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవరాజు, భారతమ్మ, మమత, పుష్ప, శ్రీనివాస్, మోహన్, ఉమ, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

ధర్నా చేస్తున్న ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రంజిత్

కలెక్టరేట్, అక్టోబర్ 23 : రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అంగూరి రంజిత్ డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని జిల్లా ఏఐఎస్ఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా రంజిత్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించకుంటే పెద్దఎత్తున ఆందోళనలను చేపడతామని హెచ్చరించారు. పెండిగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిరంతరం విద్యార్థులను పర్యవేక్షిస్తూ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు ఈశ్వర్ నిశంత్, మనిష్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ..

వేములవాడ, అక్టోబర్ 23 : వేములవాడ పట్టణంలోని పలు ప్రైవేట్ పాఠశాలలను మండల విద్యాధికారి బన్నాజీ బుధవారం తనిఖీ చేశారు. బచ్‌పన్ పాఠశాలలో జరుగుతున్న త్రైమాసిక పరీక్షలను ఆయన పరిశీలించి, పలు సూచనలు చేశారు. సీఆర్పీలు ఆకుల శ్రీనివాస్, గుడిసె సంతోషి ఉన్నారు.

కల్వర్టు నిర్మాణానికి భూమిపూజ

సిరిసిల్ల టౌన్, అక్టోబర్ 23 : పట్టణంలోని 5వ వార్డులో ప్రధాన మురుగు కాల్వపై కల్వర్టు నిర్మాణ పనులకు బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ భూమిపూజ చేశారు. సిరిసిల్ల మున్సిపల్ అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామన్నారు. మున్సిపల్ కౌన్సిలర్లు అరుణ, గడ్డం చందన, సెస్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ ఉన్నారు.

బాధిత కుటుంబానికి సాయం

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 23 : గొల్లపల్లికి చెందిన బీఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్ మారెల్లి నాగరాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఆయన వద్ద విద్యనేర్చుకున్న విద్యార్థులు బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశార